బురదమయమైన గూడూరు బస్టాండ్

చినుకు పడితే చిత్తడే..

బురదమయంగా గూడూరు బస్టాండ్

గూడూరు, జూలై 17 : చిన్నపాటి వర్షాలకే గూడూరు బస్టాండ్ చిత్తడవుతున్నది. బస్టాండ్ ప్రాంగణం మొత్తం బురదమయంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. రెండు నెలల క్రితం బస్టాండ్ పునఃప్రారంభం కాగా, కొంతమేరకు మరమ్మతు చేసి చుట్టూ ప్రహరీ నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉన్నా బస్టాండ్ ప్రాంగణంలో నాణ్యతలేని మొరం పోయడంతో వర్షాలకు బురదమయంగా మారింది. వెంటనే అధికారులు స్పందించి బస్టాండ్ ప్రాంగణం మొత్తం సీసీ వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు హామీన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ నిర్మల**, D/o : **రాము**, **వయస్సు** : 22 సం॥లు, **వృత్తి** : విద్యార్థిని, **నివాసం** : ఇ.నెం. 6-5-20, మరిపెడ బంగ్లా, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద హామీన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామ పంచాయితీ అబ్బాయిపాలెం, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల అబ్బాయిపాలెం గ్రామ రెవిన్యూ సర్వే నెం. 410/A మరియు 411ల లోని మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణం : 148-20 చ॥గ॥లు సమము : 123-91 చ॥మీ॥లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు, **డాక్యుమెంట్ నెం. 6816/2021** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : నర్ర కరుణాకర్ గారి ఖాళీ స్థలం, **పడమర** : 20'-0'' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరము** : నర్ర కరుణాకర్ గారి ఖాళీ స్థలం. **దక్షిణం** : బి.శ్రీదేవి గారి ఖాళీ స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు హామీన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గంట ఉమా**, W/o : **మల్లయ్య**, **వయస్సు** : 36 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 3-2-72, మెయిన్ రోడ్, మరిపెడ, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : మున్సిపాలిటీ మరిపెడ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల మరిపెడ మున్సిపాలిటీ రెవిన్యూ సర్వే నెం. 426 మింజుమలే ప్లాటు నెం. 127 (పార్టు)లోని ఖాళీ స్థల విస్తీర్ణం : 100-00 చ॥గ॥లు, సమము : 83-61 చ॥మీ॥లు సదరు ఖాళీ స్థలంలో ఎలాంటి కట్టడములు నిర్మాణములు లేవు. (సమీప డోర్ నెం. 5-2), **డాక్యుమెంట్ నెం. 12452/2023** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : 33'-0'' వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 134, **ఉత్తరము** : ప్లాటు నె. 127 (పార్టు), **దక్షిణం** : ప్లాటు నెం. 127 (పార్టు)

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

తొర్రూరు, జూలై 17 : తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలగిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. గురు పౌర్ణమి సందర్భంగా ఈ నెల 21న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ ఆర్టీసీ వరంగల్-1 డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. సర్వీసు నంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 19న మధ్యాహ్నం 3 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుంచి బయలుదేరి జూలై 20న ఉదయం 6 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుడి దర్శనం.. మధ్యాహ్నం ఒంటిగంటకు వెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం.., సాయంత్రం 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత 21న అరుణాచలం నుంచి బయలుదేరి 22న ఉదయం శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం దర్శనం అనంతరం హన్మకొండకు చేరుకుంటుందన్నారు. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.4500, పిల్లలకు రూ.3000గా సంస్థ నిర్ణయించిందన్నారు. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్ tsrtconline.in లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని, సమాచారం కోసం 9866373825, 7382855492 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రాణాలు తీస్తున్న ఎన్‌హెచ్-563



దంతాలపల్లిలో ముగ్గురు మృతికి కారణమైన జాతీయ రహదారిపై గుంత

- అడుగడుగునా గుంతలతో అధ్వానంగా జాతీయ రహదారి
- ఒక్క జూలై నెలలోనే నలుగురి మృత్యువాత
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని సంబంధిత అధికారులు

నర్సింహులపేట, జూన్ 17 : ఎన్‌హెచ్ – 563 మృత్యు రహదారిగా మారింది. అడుగడుగునా గుంతలతో వాహనదారులు, ప్రయాణికులకు నరకం చూపిస్తున్నది. ఒక్క జూలై నెలలో నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినా రహదారికి మరమ్మతు చేయించాలన్న సోయి సంబంధిత అధికారులకు లేదు. ప్రజా ప్రతినిధులు మాత్రం మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చేతులు దులుపుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తొర్రూరు మండల సరిహద్దు నుంచి దంతాలపల్లి, నర్సింహులపేట, మరిపెడ మండల కేంద్రాల మీదుగా ఖమ్మం జిల్లాకు వెళ్లే ఎన్‌హెచ్-563 గుంతలమయంగా మారింది. ఈ నెల 5న దంతాలపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంత జరిగినా స్పందించకపోవడంతో ఈ నెల 16న మంగళవారం రాత్రి మరిపెడ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో ప్రాణం గాలిలో కలిసింది. శ్రీనివాస్ (45) అనే వ్యక్తి మృతిచెందడంతో, అతడి బంధువులు జాతీయ రహదారిపై ఆందోళన చేశారు. ఇంత జరుగుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దీనికి తోడు రోడ్డుపై ఎక్కడా ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడం.. రహదారిపై వేసిన తారు ఎత్తు పల్లాలుగా ఉండడంతో ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాద వార్త వినాల్సి వస్తుందోనని స్థానిక ప్రజలు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బోల్తా పడిన ఆటో (ఫైల్)

కురవి: ఏటి నీటిని ఆలయంలోకి తీసుకొస్తున్న పూజారులు

కేసముద్రం: బోనాలతో వెళ్తున్న మహిళలు

గూడూరు: బోనాలతో వెళ్తున్న మహిళలు

వైభవంగా తొలి ఏకాదశి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: తొలి ఏకాదశి పర్వదినాన్ని జిల్లా ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు జిల్లా కేంద్రం శివారులోని ఏటి నుంచి నీటిని తీసుకొచ్చి, ఆలయం చుట్టూ మేళతాళాలతో ప్రదక్షిణల అనంతరం పూజలు చేశారు. తొర్రూరు పట్టణంలోని శ్రీ మురళీకృష్ణ మందిరంలో మాతృ మండలి సభ్యులు మాశెట్టి జమున ఆధ్వర్యంలో ఆలయ పూజారి సాయినాథ్‌శర్మ అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యాదవ కులస్తులు బీరన్న బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో బీరన్న ఆలయానికి చేరుకొని బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. గూడూరు మండలంలోని గూడూరు, గాజులగట్టు, పొనుగోడు, నాయకపల్లి, బొల్లేపల్లి గ్రామాల్లోని ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో బోనాలు బీరన్నకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని గొల్లగూడంలో కురుమ సంఘం జెండాను సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు కోరె అనిల్ బుధవారం ఆవిష్కరించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తొర్రూరులోని మురళీకృష్ణ మందిరంలో ..

నర్సింహులపేట: వేంకటేశ్వరస్వామి

తొర్రూరు: గుర్తూరులో పీరీలతో ఊరేగింపుగా వస్తున్న ముస్లింలు

చిన్నగూడూరు: ఉగ్గంపల్లిలో పీరీలతో గ్రామస్తులు

తొర్రూరులో..

మహబూబాబాద్ రూరల్: బేతోలు గ్రామంలో..

ఇనుగుర్తి: చిన్ననాగారంలో..

గూడూరులో గుండం చుట్టూ తిరుగుతున్న పీరీలు

భక్తిశ్రద్ధలతో మొహర్రం

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా బుధవారం మొహర్రంను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. 9 రోజులపాటు గ్రామాల్లో సందడి చేసిన పీరీలను నిమజ్జనం చేశారు. చివరి రోజు ఖర్బలా కార్యక్రమం నిర్వహించారు. పాలతో మటికీలు చేసిన అనంతరం పీర్ల కొట్టం ముందు ఉన్న గుండాన్ని పూడ్చివేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

భగీరథ నీరు వృథా..

డోర్నకల్, జూలై 17 : మండలంలోని గొల్లచర్ల క్రాస్ రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకై తాగునీరు వృథాగా పోతున్నాయి. నీరంతా రోడ్లపై, ఇండ్లలో నిలిచి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. నెల రోజులుగా భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు అంటున్నారు. అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీకి మరమ్మతు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గొల్లచర్ల క్రాస్ రోడ్డు సమీపంలో భగీరథ పైపులైను లీకేజీ కావడంతో వృథాగా పోతున్న తాగునీళ్లు

చికిత్స పొందుతూ ఒకరి మృతి

డోర్నకల్, జూలై 17 : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన డోర్నకల్ లో బుధవారం జరిగింది. ఏఎస్సై శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని కిరీటాపురానికి చెందిన జీ నవీన్ కుమార్ (36) ఈ నెల 8న ఆర్థిక ఇబ్బందులతో తాగుడుకు బానిసై ఇంట్లో ఉన్న రేకుల షెడ్డుకు ఉరేసుకొన్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ఖమ్మం ఏరియా వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. తండ్రి జానకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు. నవీన్‌కుమార్‌కు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

చేపల వలకు చిక్కిన కొండచిలువ

కొత్తగూడ, జూలై 17 : కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామంలో మంగళవారం మత్స్యకారులు వేసిన చేపల వలకు భారీ కొండచిలువ చిక్కింది. వేలుబెల్లి గ్రామ పెద్ద చెరువులో కొండ చిలువ ఉందని వారం రోజులుగా గ్రామస్తులు భయాందోళనకు గురవుతుండగా, మంగళవారం చేపల వలకు చిక్కడంతో ఊపిరి పీల్చుకున్నారు. దాదాపు 15 అడుగుల పొడవు ఉన్నది. దానిని ఫారెస్టు అధికారులు దట్టమైన అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ సూరయ్య, రాకేశ్ వర్మ, ఎనిమల్ ట్రాకర్ శివకృష్ణ పాల్గొన్నారు.

చేపల వలకు చిక్కిన 15అడుగల కొండచిలువ

యువతి అదృశ్యం

డోర్నకల్, జూలై 17: యువతి అదృశ్యమైన ఘటన మండలంలోని రాముతండాలో బుధవారం జరిగింది. రాము తండాకు చెందిన 18ఏళ్ల యువతి ఈ నెల 10న కాలేజీకి వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు ఇంట్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. యువతి తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

ఎస్పీకి మొక్క అందజేస్తున్న ఏఆర్ఐ నాగేశ్వర్‌రావు

మహబూబాబాద్ రూరల్, జూలై 17 : పోలీస్ శాఖలో కీలకమైన ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆర్ఐ నాగేశ్వరావుకు ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సూచించారు. బుధవారం ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరావు ఎస్పీకి మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతిభద్రతలను కాపాడడంలో, అసాంఘిక శక్తులను అణచివేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆర్ఐ నాగేశ్వర్‌రావు గతంలో గ్రేహౌండ్స్‌లో పని చేశారు.

గీత కార్మికుడికి ఆర్థిక సాయం

ఇనుగుర్తి, జూలై 17 : తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రగాయాలైన మండల కేంద్రానికి చెందిన గీతకార్మికుడు వేముల చిన్నయాదగిరికి భారత వాలీబాల్ జట్టు మాజీ కెప్టన్, గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం గ్రామ గౌరవ సలహాదారు కన్న వెంకటనారాయణ రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. వెంకటనారాయణను గౌడ కౌండిన్య సంఘం అధ్యక్షుడు కూటికంటి మధు, సంఘం సభ్యులు అభినందించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

గూడూరు, జూలై 17 : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని గూడూరు సీఐ బాబురావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులు, దుకాణాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా గూడూరు మూల మలుపుల వద్ద జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగుతున్నాయని, రద్దీ ఉండే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టులు పెట్టుకొని వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నగేశ్‌తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఏకలవ్య'లో బీసీలకు అవకాశం ఇవ్వాలి

గూడూరు, జూలై 17 : గూడూరులో నిర్మిస్తున్న ఏకలవ్య గురుకుల పాఠశాలలో నిరుపేద బీసీ, ఓసీ విద్యార్థులకు కూడా అవకాశమివ్వాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. బుధవారం ఢిల్లీలోని క్యాంపు కార్యాలయంలో కిషన్‌రెడ్డిని కలిసి మండలంలోని సమస్యలను వివరించారు. గూడూరులో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాలలో బీసీ, ఓసీ విద్యార్థులకు కూడా కొన్ని సీట్లు కేటాయిస్తే ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. భీమునిపాదం జలపాతం, ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య, నాయకులు చీకటి కిరణ్, చందు, మోహన్, భీష్మ వర్మ, శ్రీనివాస శర్మ పాల్గొన్నారు.

చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

బయ్యారం, జూలై 17 : గిరిజన రైతులకు న్యాయం చేసి కాంగ్రెస్ నాయకులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బానోత్ మురళీకృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని కస్తూరినగర్, బీరోనిమడవ, పందిపంపుల, కంబాలపల్లి, కాచనపల్లి గ్రామాల్లో రైతులు ఏండ్లుగా సాగు చేసుకున్న భూములు అటవీ శాఖ ట్రెంచ్ కారణంగా కోల్పోయారని తెలిపారు. ఆ సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలో ఉన్నారని, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలన్నారు. పోడు పట్టాలున్నా భూములను దున్నుకోకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కోరం ఇప్పటికైనా కనకయ్య గిరిజన రైతుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరారు.

ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి

గార్ల, జూలై17 : ప్రజాఆరోగ్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి గాడిపల్లి పద్మ అన్నారు. బుధవారం గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న సంఘం సభ్యులకు నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంటనే స్పందించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారినపడి ఇబ్బంది పడుతున్న రోగులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, ఐద్వా సంఘం సభ్యులు సత్యవతి, చింత మౌనిక పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ మండల కమిటీ

తొర్రూరు, జూలై 17: పీడీఎస్‌యూ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తొర్రూరు డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా గాదెగాని జశ్వంత్, కార్యదర్శిగా ఉడుత వేణు, ఉపాధ్యక్షుడిగా విష్ణు, కోశాధికారిగా పొడిశెట్టి వినయ్, చాగంటి ప్రదీప్, సహాయ కార్యదర్శిగా తండా అభిలాష్, కమిటీ సభ్యులుగా అరుణ్‌కుమార్, అశోక్, సిద్దు, సాగర్, వినీల్, రాకేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు అనిల్, శ్రావణ్, రమేశ్, నవీన్, సుమంత్, అరవింద్, వంశీ, సమత, కావ్య పాల్గొన్నారు.

జగన్నాథం ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

తొర్రూరు, జూలై 17 : పెరమండ్ల జగన్నాథం ఆశయ సాధన కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో మానుకోట సీపీఎం పార్టీ ఉద్యమ నిర్మాత పెరమాండ్ల జగన్నాథం వర్ధంతిని మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. మానుకోట తాలూకాలో సీపీఎం ఉద్యమం నిర్మాణంలో జగన్నాథం కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం తొర్రూరు, నెల్లికుదురు మండలాల కార్యదర్శులు ఎండీ యాకూబ్, పెరమాండ్ల తిలక్‌బాబు, గ్రామ కార్యదర్శి సాయిముల్లు, మార్గ సాంబయ్య, బోర స్వామి, జితేందర్, యాకయ్య, మమత పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

కేసముద్రం, జూలై 17 : పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కేసముద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కోరుకొండపల్లి గ్రామంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా బయ్యారం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చొప్పరి శేఖర్, మంద భాస్కర్, బోనగిరి హైమావతి, గుండెల కొమురయ్య, గుండు సోమయ్య, గురువయ్య, ఇమామ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

మహబూబాబాద్ రూరల్, జూలై 17 : గుగులోత్ కిషన్‌నాయక్ ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూతనందించారని గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, హరినాయక్ అన్నారు. జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన కిషన్‌నాయక్‌ను మంగళవారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక వైపు ఉపాధ్యాయుడిగా, మరోవైపు సామాజిక ఉద్యమాల్లో ప్రధాన పాత్ర పోషిస్తూ, చదువుకు దూరంగా ఉన్న ఎంతోమంది దళిత, గిరిజన విద్యార్థులకు నోట్‌బుక్స్‌తోపాటు ఇతర కల్పించినట్లు తెలిపారు. యువత కిషన్‌నాయక్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ కిషన్, సీతారాం, రెడ్యానాయక్, మూతి భద్రి, శ్రీను పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

CHANGE OF NAME

I, **RAGI VANI** (New Name) W/o **RAGI SHASHIDHAR** and D/o **GUGGILLA RAVINDER**, previously called **GUGGILLA VANI** (Old Name), Residing at H.No. 2-7-1352/6/1, Vijaypal Colony, Waddepalli, Hanamkonda, Hanumakonda District. T.S. India and solemnly declare.

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323325

OLD AGE HOME

★ఒంటిగా హాంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323326

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లై